# పెద్దలకు మాత్రమే



*

## గంటి రమాదేవి

# పూజాఫలం

*

ఓం కేశవః నారాయణ మాధవ అని భగవన్నామ స్మరణ చేసుకుంటూ కోనేరులో దిగి, వెండి చెంబు నీళ్ళు పట్టాడు గౌతమ్. మెట్లు ఎక్కి, కోనేరు గట్టుమీదున్న తోటలో పూలు కోసి బలరామ, సుభద్రా సహితుడైన జగన్నాథస్వామి కోవెలలోకి వెళ్ళాడు.

కొండ క్రింద వూరింకా పూర్తిగా మేల్కోలేదు. బాలార్కుని కిరణాలు మేలిమి బంగారం లాటి గౌతమ్ శరీరం మీద పడి పరావర్తనం చెందుతున్నాయి.

చెంబులోని నీళ్ళు పంచామృతాలకు బదులుగా పోసి పూలను విగ్రహాల ముందుంచి నమస్కరించాడు. గౌతమ్‌కు అసంతృప్తిగా ఉంది.

తన పూజలో శ్రద్ధ లోపించింది. కారణం తన మనస్సులో నెమ్మదిగా నిండుతున్న మంజుల రూపం.

ప్రాపంచిక విషయాలకు దూరంగా వుండాలనే జ్ఞానం తెలిసినప్పటినుంచి గౌతమ్ ఆకాంక్ష. తన ఇష్టానికి వ్యతిరేకంగా కొన్ని సంఘటనలు జరగడంతో విరక్తిగా ఇంటి నుంచి బయలుదేరాడు.

ఆ వూరి పెద్ద చెంగల్వ రాయుడు ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయిని తీసుకొచ్చి, చిన స్వామి! ఈవిడ ఇక్కడే వుంటుంది... అంటే ఈ గుళ్ళోనన్నమాట. నీలాగే చిన్న వయసులోనే భక్తి ఎక్కువ... అన్నప్పుడు గౌతమ్ గతుక్కుమన్నాడు.

"అయ్యో! నేను ఇటువంటివి గిట్టకే ఇంట్లోంచి వచ్చేసి ఇక్కడ చేరాను. ఇంకో నాలుగేళ్ళు జగన్నాథుని సేవ చేసి ఆ తర్వాత మంచి గురువును ఎన్నుకుని పూర్తిగా పారమార్థికంలో పడాలని ఆలోచన..."

"అందుకే చినస్వామి! పైగా ఈ అమ్మాయి బాగా చదువుకుంది. ఉపనిషత్తులు, వేదాలు..."

"అవి ఆడవాళ్ళకు నిషేధాలు..."

"మామూలుగా అయితే అంతే... ఈవిడ సిద్ధురాలు. సిద్ధులకు హద్దేముంది..."

అప్పుడు పరీక్షగా చూశాడు గౌతమ్.

తెల్లకలువ రేకులా కళ్ళు, దోరమామిడి పండు రంగులో వున్న గుండ్రటి ముఖం, భుజాలమీదుగా జారుతున్న నల్లటి పట్టుదారాల్లా కేశాలు, దానిమ్మ గింజల్లా పళ్ళు, పగడాలాటి పెదవులు, ఎత్తయిన ఎద బరువులు, నిండైన జఘ్య భాగం...

"ఈమె సిద్ధురాలా! ఇలాంటి యువ్వనవతి... " మనసులో అనుకున్నాడు గౌతమ్.

అతని ఆలోచనలు పసిగట్టినట్టు అన్నాడు చెంగల్వ రాయుడు... "నలకూబరుడిలా నువ్వు లేవూ? అయినా సన్యాసివే..." అని గలగలా నవ్వి వెళ్ళిపోయాడు.

మంజుల గౌతమ్ కళ్ళలోకి చూసి అంది... "మీకు ఇబ్బందయితే వెళ్ళిపోతాను..."

కంగారుగా అన్నాడు గౌతమ్ "వద్దు... వద్దు..."

"బ్రతికించారు... అయినా బంగారం కొలిమిలోనే ప్రకాశిస్తుంది. మలినాలు పోగొట్టుకుని... మనలాంటి సిద్ధులు కూడా మనస్సుని సంయమనం చేసి సిద్ధిపొందాలి..." అంది.

ఆ రాత్రి గౌతమ్‌కు నిద్ర పరిగా రాలేదు.. చెవులలో మంజుల మృదువైన స్వరం సంగీతంలా వినవస్తూ వుంది.

పూజ పూర్తికాకముందే మంజుల వచ్చేసింది...

"అరె! పూజ పూర్తయిపోయిందా? ఏమిటి గౌతమ్ అంత తొందర..." అని అతని చేతిలో పూల బుట్టనందుకుని తోటలోకి పరుగెత్తింది. అలా అందుకోవడంలో తన శరీరాన్ని పూర్తిగా గౌతమ్‌కు అదిమి పట్టింది సాధ్యమైనంత సేపు.

గౌతమ్ విద్యుత్‌ఘాతం తిన్నవాడిలా అయిపోయాడు.

మధ్యాహ్నం మామూలుగా తినే మాడిన రొట్టె బదులు గౌతమ్‌కు రుచికరమైన వంట చేసిపెట్టింది మంజుల. గుడిలో పూజారిగా చేరినప్పట్నుంచి అంత రుచికరమైన భోజనం ఎప్పుడూ చేయలేదు గౌతమ్.

రాత్రిళ్ళు మంజుల అక్కడ వుండనరదుకు సంతోషంగా వున్నా "వుంటే బాగుండును"ని అనిపిస్తోంది గౌతమ్‌కు.

నాలుగు రోజులయిన తర్వాత మంజుల అంది..

"నేను ఇక్కడకు వచ్చిన సంగతి మరిచినట్టున్నావ్? మన చదువు ఎప్పుడు మొదలుపెడదాం?..."

"చదువా?..."

"అదే సిద్ధి పొందే చదువు..."

"నా కర్థంకాలేదు..."

మంజుల గౌతమ్‌కేసి కొంచెం సేపు దీర్ఘంగా చూసి అంది... "నీ చేత యజ్ఞం చేయిస్తాను..."

"ఏ యజ్ఞం..."

"బృహదారణ్యక ఉపనిషద్‌లో చెప్పిన యజ్ఞం..."

"అదేమిటి?..."

"తర్వాత చెప్తాను... "ముందు మనం ఒకరినొకరుతెలుసుకోవాలి..."

'ఎలా?..."

"మనం కాబోయే సిద్ధులం... మనకు ఎటువంటి మానసిక దౌర్బల్యాలు ఉండరాదు..."

మధ్యాహ్నం కోవెల వుండే కొండమీదకు ఎవరూ రారు. అక్కడున్న గౌతమ్ ఇంటికి అసలెవరూ రారు... కొండమీద చల్లటిగాలి కూడా సెగలా అనిపిస్తోంది మంజుల సాంగత్యంలో గౌతమ్‌కు.

మంజుల మాట్లాడకుండా పై బట్ట తీసిపారవేసింది. పూర్ణకుంభాల్లా వున్న పాలిండ్లపై పరదా తొలగించింది. అవాక్కయిపోయాడు గౌతమ్... ఆ హఠాత్పరిణామానికి తట్టుకోలేకపోయాడు.

"ఏమిటిది?..."

నవ్వుతూ అంది మంజుల... అంది.

"అష్టపదులు చదివావుగా గౌతం... జగన్నాథుడైన గోపాలుడు గోపికల పాలిండ్లపై విశ్రాంతి తీసుకోలేదా? గోపికల మదన పీఠాలపై...

"ఆయనేమో ఘటనా ఘటన సమర్థుడు..."

"మనం కాబోయే సిద్ధులం... మనకు హద్దుబుండరాదు..." మంజుల నవ్వుతూ పూర్తిగా ఆచ్ఛాదనను తొలగించివేసింది. అటువంటి ముగ్ధమోహన రూపాన్ని గౌతమ్ జన్మలో చూడలేదు. స్త్రీమూర్తి లోపల ఇన్ని అందాలుంటాయా..."

## సెంటర్ సెన్సేషన్

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**



గౌతమ్ తల ఆకాశంలో చుక్కలమధ్య ఉంది. ఈమె సిద్ధురాలా? లేక తనను పరీక్షించడానికి వచ్చిన మనిషా!

బంగారు విగ్రహంలా మంజుల తన పూర్తి నిజ సౌందర్యాన్ని ప్రదర్శిస్తుందే! ఎన్ని రాజ్యాలిచ్చినా ఎంత పుణ్యం మూటకట్టుకున్నా ఏ రంభో, తిలోత్తమో చూపించలేని అందాలు కదా!

నవ్వుతూ అంది మంజుల " గీత గోవిందంలో ఎప్పుడో జయదేవుడు రాశాడు. పసుపుపచ్చని వస్త్రాలతో కృష్ణుడు పొదరింట్లో రాధకోసం చేరుతాడు. రాధ నీలి రంగు వస్త్రాలతో అక్కడే వుంటుంది... కొన్ని ఘడియల తర్వాత వారి వస్త్రాలు తారుమారవుతాయి. కృష్ణుడు నీలవర్ణపు వస్త్రాలతోను, రాధ పసుపు పచ్చని వస్త్రాలతోను బయటకు వస్తారు. వెలుతురులోచూసుకుని జరిగినది తెలుసుకుని సిగ్గుతో ఎర్రబడతారు..."

మంజుల మాట్లాడుతూ నెమ్మదిగా గౌతమ్ వద్దకు వచ్చింది. "ఆ రాధా కృష్ణులు చేసినదే చెయ్యలేకపోతే మనకి సిద్ధి ఎలా లభ్యమవుతుంది..." అని గౌతమ్ వస్త్రాలపై చేయివేసింది.

"ఎప్పుడో ఏడు వందల ఏళ్ళ క్రితమే ఇది వ్రాయబడింది. మనం ఇలా చేయాలని రాసింది..." అంటూ తన పని పూర్తి చేసింది.

గౌతమ్ మనసులో అగ్నిపర్వతంలాంటి తమస్సు ఆవిర్లు కక్కుతూ భగ్గున పైకెగసింది. మంజుల చేస్తున్న దానికి అభ్యంతర పెట్టలేదు.

"ఇప్పుడు నిన్ను సోమయాజిని చేస్తాను. నీ చేత యజ్ఞం చేయిస్తాను...." మంజుల అంది.

"ఏమిటిది?"

"చెప్పానుగా! బృహదారన్యక ఉపనిషత్తులో చెప్పిన యజ్ఞం అదేమిటంటే—
స్త్రీః అగ్నిః... హోమకుండం యజ్ఞఫలం
సిద్ధిః అని శ్లోకం...

నాగస్వర మధుర సంగీతం వినే కోడెనాగులా గౌతమ్ తన వశం తప్పి బుసలు కొట్టాడు.



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**

మంజుల వడుపుగా బుసలు కొట్టే నాగుపామును తన వశం చేసుకుని లొంగ తీసుకుంది.

కొన్ని పగళ్ళు... రాత్రులు మంజుల వాయించే నాగస్వరాన్ని వింటూ ఆమె సర్వస్వాన్నిఆస్వాదిస్తూ గడిపాడు గౌతమ్.

అన్ని రోజులు గుడివైపుకన్నెత్తి చూడ లేదు!

దేముడి సంగతి తలచలేదు!

మంజుల శరీరమే గౌతమ్ దేవాలయం!

ఆమెతో క్రీడించడమే అతని పూజ.

***

కొన్ని రోజుల తర్వాత బయటిలోకాన్ని చూసిన గౌతమ్ బయట నిలబడి వున్న వూరి పెద్ద చెంగల్వ రాయుడు కనుపించాడు.

''ఏం చినసామీ? ఇక నీ సిద్ది సాధన పూర్తయిందా? ఇక మంచి గురువును ఎన్నుకుని హిమాలయాలకు పోతావా?...''

గౌతమ్ ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

''సిద్ధిపొందలేదు... '' అన్నాడు. అతని మాటల్లోని దిగులును చూసి అన్నాడు చెంగల్వరాయుడు.

''సామీ! విత్తనం నుండి మొక్క వస్తుంది. అప్పుడే మరో పండు వస్తుంది... విత్తనంనుండే పండు రాదు...''

''మీరనేది నాకర్థం కావడంలేదు''

''నీకు చెప్పాలా! బాగా చదివిన వాడివి. బాల్యదశలో చదువు, యవ్వనదశలో గృహస్థాశ్రమం, వడి వయసులో వానప్రస్థమూ, చివరకు సన్యాసమూ సమంజసంగా వుంటుంది... పరవళ్ళు తొక్కే నీలాటి వయసులో సన్యాసం తగదు. అందుకే ఈ ఏర్పాటు...''

గౌతమ్‌కు మతిపోయింది...

''అయితే... ఈమె... ఈమె?''

''సిద్ధురాలు కాదు.. ఈమె... ఈ

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ నాల్గవ పేజీ
చదువుతున్నారు

మె?

''సిద్ధురాలు కాదు... నీలాగే చదువుకున్న ఒక అందమైన అమ్మాయి''

''అంటే... అంటే... నేను ఇన్నాళ్ళు చేసినది తప్పు...''

''తప్పూ కాదు... వ్యభిచారమంతకంటే కాదు...''

గౌతమ్‌కు అర్థంకాలేదు... ఈ పూరి పెద్ద ఎందుకిలా వేశాడు.

''స్వామి! ఇదంతా నేను చేసినది కాదు. మీరువద్దనుకున్న మీ బంధువులే నాచే ఇలా చేయించారు.''

''బంధువులా? నాకెవరూ లేరు...''

''మరిచిపోయి వుంటారు. దాదాపు ఒక దశాబ్దం వెనుక మీకు ఇష్టం లేకపోయినా మీకుపెళ్ళి జరిగింది...'

''అదో విధి నాకిచ్చిన విషఫలం...''

''అదంత తేలిక కాదు. మీరు వివాహం చేసుకున్న ఆ స్త్రీ జీవితం నాశనమయింది... అలాటి స్త్రీ దుఃఖం మీకు మంచిదా?...''

''నా భార్య కురూపి. తెలివిలేనిది. చదువులేదు...''

''మంజుల...''

మంజుల పేరు వినగానే తియ్యటి జ్ఞాపకాలు తుమ్మెదలా గౌతమ్ తలనిండా ముసురుకున్నాయి.

''ఈమె ఒక కమలం. చదువులో తెలివిలో అసామాన్యమైనది...''

''స్వామీ! ఆమె ఈమె... ఈ పదేళ్ళలో గొంగళిపురుగు సీతాకోక చిలుకయినట్టు ఈమె మారింది.''

గౌతమ్ ఆశ్చర్యంతో, ఆనందంతో అన్నాడు.


''మంజుల నా భార్యా!''

''అవును... ఇప్పుడు నమ్ము... నువ్వేపాపం చేయలేదు...''

''ఇక చెయ్యను! ఇప్పుడు క్రమం తప్పకుండా గృహస్థాశ్రమాన్ని స్వీకరిస్తాను...'' అన్నారు గౌతమ్.

''హమ్మయ్య! మా ఆశయం మీ పెద్దల. ఆశ నెరవేరాయి...'' మంజుల లోపల్నించి వస్తూ అంది ''ఇదే యజ్ఞఫలం'' నర్మగర్భమైన ఆమె మాటలకు చిరునవ్వు నవ్వాడు గౌతమ్!

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ***




బాత్‌రూం తలుపు సందు నేనున్నానని తెలీదా?''
ల్లోంచి చూస్తున్న నౌకరు ''పొరపాటైంది సార్.
తో చెన్నయ్య— ''ఏరా? అమ్మగారనుకుని—''
వాళ్లెలా వుంది? లోపల

—ఎస్.ఎస్.ఆర్ (పొన్నూరు)

